# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

**ఏర్పాట్లను పరిశీలించిన మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్, ఏసీపీ అంజయ్య**

- మహేశ్వరంలో 92.06, సరూర్‌నగర్‌లో 82.24, మీర్‌పేటలో 86 శాతం పోలింగ్

**మహేశ్వరం:** హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియ మండల కేంద్రంలో సోమవారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8గంటలకు ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 4గంటల వరకు కొనసాగింది. మండల కేంద్రంలో గడికోటలో ఉన్న జెడ్పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాలలో ఉపాధ్యాయులు త మ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండల పరిధిలో మొత్తం 60మంది ఓటర్లుండగా 58మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఇందులో పురుషులు–34 మంది, స్త్రీలు–24 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 92.06శాతం ఓటింగ్ నమోదయిందని తహసీల్దార్ మహమూద్ అలీ చెప్పారు. మహేశ్వరం డీసీపీ సీహెచ్. శ్రీనివాస్, ఏసీపీ అంజయ్య, సీఐ మధుసూదన్ పోలింగ్ స్టేషన్‌ను సందర్శించి ఎన్నికల సరళిని, పోలీస్ బందోబస్తును పరిశీలించారు. సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లో బ్యాలెట్ బాక్సులను భద్రపరిచారు. ఈ నెల 16న ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుందని అధికారులు వెల్లడించారు.

**పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్**

**హుడాకాంప్లెక్స్:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సరూర్‌నగర్ వీఎం హోంలో ఏర్పాటు చేసిన ఐదు పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ హరీశ్ సందర్శించారు. పోలింగ్ సరళిని, ఏర్పాట్లను పరిశీలించారు. మొత్తం 3,085 ఓటర్లకు గాను 2,537 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సరూర్‌నగర్ పరిధిలో 82.24 శాతం పోలింగ్ నమోదైనట్లు పోలింగ్ అధికారి జయశ్రీ తెలిపారు.

**ప్రశాంతంగా పోలింగ్**

**మీర్‌పేట:** మీర్‌పేట కార్పొరేషన్ పరిధిలోని చల్లా లింగారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. 74, 74ఏ పోలింగ్ కేంద్రాలలో మొత్తం 1,110 ఓట్లకు గాను 995 ఓట్లు పోలయ్యాయి. 86 శాతం పోలింగ్ నమోదైనట్లు మీర్‌పేట సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. పోలింగ్ కేంద్రాలను రాచకొండ పోలీస్ కమిషనర్ డీ.ఎస్.చౌహాన్, ఎల్బీనగర్ డీసీపీ సాయిశ్రీ, ఏసీపీ పురుషోత్తంరెడ్డి పరిశీలించారు.

**జిల్లెలగూడలో..**

**మీర్‌పేట:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా మీర్‌పేట జిల్లెలగూడలో బీజేపీ అభ్యర్థి ఏవీఎన్.రెడ్డి తరపున నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు సందర్శించారు. ఆయన పోలింగ్ సరళిని అడిగి తెలుసుకు న్నారు. కార్యక్రమంలో మీర్‌పేట, బడంగ్‌పేట కా ర్పొరేషన్ల కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు ఉన్నా రు.

**కందుకూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో..**

**కందుకూరు:** మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిసాయి. కందుకూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో మొత్తం 44 ఓట్లు ఉండగా 43 ఓట్లు పోలయ్యాయి. అందులో స్త్రీలు–8, పురుషులు–35 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు వెల్లడించారు. కాగా పోలింగ్ బూత్‌ను ఏసీపీ అంజయ్య, సీఐ కృష్ణంరాజు, తహసీల్దార్ మహేందర్‌రెడ్డి తదితరులు పరిశీలించి ఎన్నికలు సజావుగా జరిగేలా సిబ్బందికి సూచనలు చేశారు.


హుడాకాంప్లెక్స్: భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీసీపీ సాయిశ్రీ


మహేశ్వరం: ఓటేసినట్లు చూపుతున్న ఉపాధ్యాయులు


మహేశ్వరం: ఎన్నికల ఏర్పాట్లను పరిశీలిస్తున్న మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్, ఏసీపీ అంజయ్య


కందుకూరు: పోలింగ్ బూత్ వద్ద సిబ్బందికి సూచనలు చేస్తున్న ఏసీపీ, సీఐ


మీర్‌పేట: పోలింగ్ సరళిని తెలుసుకుంటున్న అందెల శ్రీరాములు యాదవ్


కందుకూరు: ఓటు హక్కు వినియోగించుకున్న ఉపాధ్యాయులు


మీర్‌పేట: జిల్లెలగూడ పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు


మహేశ్వరం: పోలింగ్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు

## క్లుప్తంగా

### నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

**హుడాకాంప్లెక్స్:** చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా మంగళవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ డివిజినల్ ఇంజినీర్ కే.రామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ పెద్దఅంబర్‌పేట, లక్ష్మారెడ్డిపాలెం, పెద్దఅంబర్‌పేట పారిశ్రామిక వాడ ఫీడర్ల పరిధిలోని ప్రాంతాలలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 11గంటల వరకు అంతరాయం ఉంటుందన్నారు.

### కిన్నెర మొగులయ్యకు ఘన సన్మానం


పద్మశ్రీ కిన్నెర మొగులయ్యను సన్మానిస్తున్న కాలనీ వాసులు

**మీర్‌పేట:** మీర్‌పేట కార్పొరేషన్ జనప్రియ మహానగర్‌లో ఆదివారం రాత్రి నిర్వహించిన ఓ కార్యక్రమానికి పద్మశ్రీ, 12 మెట్ల కిన్నెర కళాకారుడు దర్శనం మొగులయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన్ను కాలనీవాసి వారణాసి సుధాకర్‌చారి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుధాకర్‌చారి మాట్లాడుతూ.. వారసత్వంగా వస్తున్న కళకు పట్టం కట్టి అసమాన్య స్థాయికి ఎదిగి భారత ప్రభుత్వం నుంచి పద్మశ్రీ అవార్డు అందుకోవడం మొగులయ్య స్ఫూర్తివంతమైన జీవితానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

### సాయిరెడ్డిగూడలో ‘కంటి వెలుగు’


కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు, పాల్గొన్న గ్రామస్తులు

**కందుకూరు:** మండల పరిధిలోని సాయిరెడ్డిగూడలో సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రజితయాదయ్య, సీహెచ్‌ఓ రవీందర్, వార్డు సభ్యులు శ్రీశైలం, ఎడ్ల లక్ష్మయ్య, గొరెంకల రామకృష్ణ, కంద శివరాణి, ఎమ్మార్పీఎస్ నాయకుడు కంద పెద్ద నరసింహ, సౌమ్య, రవీందర్, మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి పంతునాయక్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

### చిత్ర లేఔట్ సంక్షేమ సంఘం ఎన్నిక


నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న కాలనీవాసులు

**దిల్‌సుఖ్‌నగర్:** ఆర్‌కేపురం డివిజన్ చిత్రా లేఔట్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో పెండ్యాల నగేష్ ప్యానల్ ఘన విజయం సాధించింది. ఆదివారం జరిగిన ఎన్నికల్లో కాశీనాథ్ రెడ్డి ప్యానల్‌పై భారీ మెజారిటీతో గెలుపొందింది. అధ్యక్షుడిగా పెండ్యాల నగేష్, ప్రధాన కార్యదర్శిగా కృష్ణారెడ్డి, కోశాధికారిగా సద్గుణ ఎన్నికయ్యారు. సోమవారం కాలనీలో ఏర్పాటు సమావేశంలో నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. నూతన అధ్యక్షుడు పెండ్యాల నగేష్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

### కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్‌దే అధికారం

**డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి**


శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

**కడ్తాల్:** వచ్చే ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో, కొండ్రిగానిబోడ్ తండాకు చెందిన పలువురు నాయకులు రాజు, హరిచంద్, రూప్‌సింగ్, రాజునాయక్ తదితరులు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, సర్పంచ్ సేవ్యానాయక్, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, నాయకులు మల్లేశ్‌గౌడ్, రామకృష్ణ, రమేశ్‌గౌడ్, రమేశ్, చంద్రశేఖర్‌గౌడ్, అభిలాష్‌నాయక్, వాల్య తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి ఘనత ఆమెదే..

- మంత్రిపై దుష్ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోం
- బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్
- బహిరంగ చర్చకు బీజేపీ నాయకులకు సవాల్


మాట్లాడుతున్న శ్రీనివాస్

**మహేశ్వరం:** మండల పరిధిలో మంత్రి సబితారెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చకు రావాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దయ్యాల శ్రీనివాస్ బీజేపీ నాయకులు సవాల్ విసిరారు. మంగళవారం ఉదయం 10గంటలకు మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో చర్చకు మేం సిద్ధమన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి ప్రత్యేక చొరవతో నియోజకవర్గ పరిధిలో జెడ్పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాలలో, మాడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్,, ఎస్టీ గురుకుల హాస్టల్, డైట్ కళాశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఐటీఐ కళాశాలల ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. నూతన తహసీల్దార్ భవనం, 30 పడకల ప్రభుత్వ ఆస్పత్రి భవనం, సహకార బ్యాంకు నూతన భవనం, కోర్టు భవనంతో పాటు పలు కార్యాలయాల ఏర్పాటుకు మంత్రి ప్రత్యేక చొరవ తీసుకుని మంజూరు చేయించారన్నారు. మహేశ్వరం గేటు శ్రీశైలం రహదారి నుంచి మహేశ్వరం మండల కేంద్రం వరకు నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం, తుమ్మలూరు గేటు నుంచి మహేశ్వరం మండల కేంద్రం వరకు రెండు వరుసల రోడ్డు నిర్మాణం, ఎల్‌ఈడీ సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు, మండల కేంద్రంలో రోడ్డు వెడల్పు నిర్మాణం, దుకాణాల సముదాయం నిర్మాణం, రోడ్ల నిర్మాణానికి నిర్విరామ కృషి చేశారన్నారు. మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రతీ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, మౌలిక వసతులు కల్పనకు కోట్ల నిధులు మంజూరు చేయడంతో పనులు చురుగ్గా కొనసాగుతున్నాయని చెప్పారు. కేంద్రం నుంచి మహేశ్వరం మండలానికి ఎన్ని నిధులు తీసుకొచ్చారో చెప్పాలని డి మాండ్ చేశారు. మంత్రిపై బీజేపీ నాయకులు దుష్ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. రాజకీయంగా ఉనికి కాపాడుకునేందుకు ప్రాధాన్యత లేని కొంత మంది బీజేపీ నాయకులు మంత్రిపై విమర్శలు, ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యూత్ మండల ఉపాధ్యక్షుడు, బొర్ర కరుణాకర్, నాయకులు రఘుపతి, భానుప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యం కవయిత్రి మొల్ల


మొల్ల చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న శాలివాహన సంఘం నాయకులు

**కందుకూరు:** కవయిత్రి మొల్ల మట్టిలో మాణిక్యమని శాలివాహన సంఘం నాయకులు అన్నారు. సోమవారం ఆమె జయంతి సందర్భంగా మండల కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో మొల్ల చిత్రపటానికి నివాళి అర్పించారు. అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ.. శ్రీకృష్ణ దేవరాలయ కాలంలో తొలి తెలుగు కవయిత్రిగా కీర్తిగాంచారని.. వాల్మీకి రామాయణాన్ని కేవలం ఐదురోజుల్లోనే తెలుగులోకి అనువదించిన మహాప్రజ్ఞాశీలి అన్నారు. మహిళా లోకానికి ఆమె ఆదర్శనీయురాలన్నారు. కార్యక్ర మంలో శాలివాహన సంఘం మండల అధ్యక్షుడు రవి, యూత్ అధ్యక్షుడు నరేశ్, సంఘం నాయకులు జంగయ్య, లింగం, జయమ్మరాజు, అంజయ్య, నరసింహ, కిష్టయ్య, రవి, వెంకటే శ్, సాంబయ్య, శ్రీనివాస్, బాలయ్య, రాజు, లక్ష్మయ్య, నారాయణ, గణేశ్, సాయిలు, శ్రీశైలం, మధూకర్, గణేశ్ పాల్గొన్నారు.

# నార్మల్ డెలివరీలు పెరిగాయి

**కాచం సుష్మ**


మంత్రసానులను సన్మానించిన సుష్మ

**చైతన్యపురి:** కాచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం కాచం సుష్మ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మంది మంత్రసానులను ఘనంగా సన్మానించారు. అనంతరం కాంచ సుష్మ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీల సంఖ్య ఘననీయంగా పెరిగిందన్నారు. పూర్వం గ్రామీణ ప్రాంతాల్లో మంత్రసానుల పాత్ర కీలకమని, వారే ప్రథమ వైద్యులుగా వ్యవహరించేవారన్నారు. గర్భిణిలు మూడు నెలల వరకు మంత్రసానుల సంరక్షణలోనే ఉండేవారని గుర్తు చేశారు. మనిషి పుట్టుకలో మంత్రసానుల పాత్ర మరువలేనిదని, అలాంటి వారిని సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మల్లేష్‌నాయి, చందర్ నాయి. కాచం ఫౌండేషన్ సభ్యులు సాయి, లోకేష్, ఠాకూర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్బందులు తెలుసుకునేందుకే పాదయాత్ర

- డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి
- పాదయాత్రలో పాల్గొన్న గోవా నేతలు


అల్మాస్‌గూడలో పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

**బడంగ్‌పేట్:** ప్రజల ఇబ్బందులు తెలుసుకునేందుకే హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహిస్తున్నామని డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని చేపట్టిన ఈ యాత్ర మూడో రోజు అల్మాస్‌గూడకు చేరుకుంది. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ పారిజాత, దేప భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ యాత్రలో సోమవారం గోవా మాజీ పీసీసీ అధ్యక్షుడు, జోడో యాత్ర ఇన్‌చార్జి అమిత్ పత్కర్, పీసీసీ ఉపాధ్యక్షుడు జగదీశ్, బాసిత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. తొమ్మిదేళ్లుగా బీజేపీ, బీఆర్‌ఎస్ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్నాయని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టడం ఖాయమన్నారు. పెంచిన వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్, విద్యుత్, బస్ చార్జీలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరిని పలకరించినా ఇవే ఇబ్బందులు చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే వంట గ్యాస్‌ను రూ.500కే అందజేస్తామన్నారు. అనంతరం ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ ఇన్‌చార్జి నవారు మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ మహేశ్వరం అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు పి.సుదర్శన్‌రెడ్డి, బండారి మనోహర్, బాలు నాయక్, జిల్లా కార్యదర్శి బంగారు బాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి, బంగారు సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు అమృతనాయుడు, యూత్ అధ్యక్షుడు సుభాన్‌యాదవ్, బోయపల్లి వెంకట్‌రెడ్డి, రామిడి శ్రీనివాస్‌రెడ్డి, దిండు శ్రీను, ఏదుళ్ల ప్రతాప్‌రెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### కార్యకర్తలకు అండగా ఉంటాం: బీజేపీ

**తలకొండపల్లి:** కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని బీజేపీ నేత తల్లోజు ఆచారి అన్నారు. మండల పరిధిలోని చీపునుంతలకు చెందిన బీజేపీ కార్యకర్త శ్రీశైలం ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స తీసుకుంటున్నాడు. శ్రీశైలం ఆరోగ్య విషయాలను ఆచారి అడిగి తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల ఆదివారం బీజేపీ మండలాధ్యక్షుడు రవిగౌడ్ చేత రూ.7200 ఆర్థిక సహాయాన్ని శ్రీశైలం కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మల్లేశ్, దేవేందర్, మహేష్, రమేష్, ప్రశాంత్, పరమేష్, బాలస్వామి, దశరథం పాల్గొన్నారు.

### సేవా భావాన్ని అలవర్చుకోవాలి


ట్రై సైకిల్ అందజేస్తున్న దేప భాస్కర్‌రెడ్డి, చిలుక ఉపేందర్‌రెడ్డి

**దిల్‌సుఖ్‌నగర్:** ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఆర్‌కేపురం డివిజన్‌లో వాసవీ కాలనీలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌కేపురం డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు గజమాలతో ఉపేందర్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు చిలుక నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి**


స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన రాఘవేందర్‌రెడ్డి

**ఆమనగల్లు:** నిరుద్యోగ యువత అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆయన కోరారు. ఆమనగల్లు పట్టణంలోని ఐక్యతా ఫౌండేషన్ కార్యాలయంలో రెండు నెలలుగా నిరుద్యోగ యువతీయువకులకు వివిధ విభాగాలలో ఉచిత కోచింగ్ నిర్వహిస్తున్నారు. ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో శిక్షణ పొందుతున్న నిరుద్యోగ అభ్యర్థులకు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువతీయువకులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఎస్ఐ, కానిస్టేబుల్, గ్రూప్–4 వంటి ప్రభుత్వ ఉద్యోగాలు పొందడానికి ప్రణాళికాబద్ధంగా చదివి విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీజేఆర్ కోచింగ్ నిర్వాహకులు, ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

# అట్టహాసంగా బండలాగుడు పోటీలు


పోటీలను ప్రారంభిస్తున్న నేతలు

**తలకొండపల్లి:** మండల పరిధిలోని దేవుని పడకల్‌లో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని సోమవారం బండలాగుడు (పందెం గుండు) పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దాతలు శతాబ్ది టౌన్‌షిప్ ఎండీ కాసు శ్రీనివాసురెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి, ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో... విజేత ఎద్దుల జతల యజమానులకు బహుమతులు అందజేశారు. హైద్రాబాద్ రోహన్‌బాబు ఎద్దుల జతకు ప్రథమ బహుమతి రూ.1,00,116, ద్వితీయ బహుమతి కొత్తకోట గుర్నాథ్‌రెడ్డికి రూ.75,116, తృతీయ బహుమతి హైదరాబాద్ ప్రసన్నకుమార్‌రెడ్డికి రూ.50,116, చతుర్థ బహుమతి పెబ్బేరు గోపాల్‌రెడ్డికి రూ.30,116, పంచమ బహుమతి పెబ్బేర్ పరుశరాములుకు రూ.20,116 ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ విజితారెడ్డి, సర్పంచ్ శ్రీశైలం, ఉపసర్పంచ్ తిరుపతి, ఆలయ చైర్మన్ రాజుకుమార్‌రెడ్డి, పీఏసీఎస్ మల్లేశ్, సత్యం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శంకర్, స్వామి, మాజీ ఎంపీటీసీ రవి, మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్, ఎంపీటీసీ రఘు, లక్ష్మయ్య, ఎలమందారెడ్డి, యాదయ్య, కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.